ప్రజాశక్తి
శనివారం 30 మార్చి 2024 5 శ్రీ సత్యసాయి

నేడు 'మేమంతా సిద్ధం'

◆ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటన

◆ గుత్తి, పామిడి, గార్లదిన్నె, రాప్తాడులో బస్సుయాత్ర

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' కార్యక్రమం శనివారం అనంతపురం జిల్లాలో జరుగనుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం పేరుతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బస్సు యాత్రను చేపట్టిన విషయం తెలిసిందే. శనివారానికి ఈ యాత్ర అనంతపురం జిల్లాలోకి ప్రవేశించనుంది. మధ్యాహ్నం భోజన విరామం వరకు కర్నూలు జిల్లాలో ఈ యాత్ర ఉంటుంది. సాయంత్రం నాలుగు గంటలకు బసినేపల్లి వద్ద అనంతపురం జిల్లాలో ఈ యాత్ర ప్రవేశిస్తుంది. అక్కడి నుంచి గుత్తి, పామిడి, గార్లదిన్నె, రాప్తాడు మీదుగ సాయంత్రం 7.30 గంటలకు ఐటుకలపల్లి వద్దకు చేరుకుంటారు. అనంతరం రాత్రికి కృష్ణంరెడ్డిపల్లిలో బస చేస్తారు.

అసంతృప్తులపై దృష్టి సారించేరా ?

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలో అసంతృప్తులు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టి సారిస్తారా అని పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నాయి. టిక్కెట్లు ప్రకటించినప్పటి నుంచి ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని చల్లార్చేందుకు కొంత ప్రయత్నాలు జరిగినా పెద్దగా ఫలితం కనిపించలేదు. ఆత్మకూరు నియోజకవర్గాల్లో ఇవి ఉన్నాయి. గుంతకల్లులో ఎడిసిసి మాజీ ఛైర్మన్ వీరాంజినేయులు, వై.వెంకటరామిరెడ్డిల మధ్య విభేదాలున్నాయి. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు బాహాటంగానే ఇవి వెల్లడయ్యాయి. ఇప్పటికీ ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. శింగనమల నియోజకవర్గంకు సంబంధించి వీరాంజినేయులుకు వ్యతిరేకంగా నియోజకవర్గంలోని ఆత్మకూరు మండి నాయకులు ఉన్నారు. వీరు కూడా బాహాటంగానే తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. వీరాంజినేయులపై కంటే ప్రభుత్వ సలహాదారులుగానున్న సాంబశివారెడ్డి పై ఉన్న వ్యతిరేకత అధికంగా ఉంది. ఆయన వద్ద పనిచేసే ఇద్దరో వీరాంజినేయులు కాబట్టి ఆయనకు సహకరించబోమని చెబుతున్నారు. రాప్తాడులోనూ కొంత మంది మీడియా సమావేశం ఏర్పాటు చేసి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి వ్యతిరేకంగా గళం వినిపించారు. అనంతపురం అర్బన్‌లో ముఖ్య నేతలంతా అసంతృప్తితోనున్నారు. ఈ విషయాన్ని అధిష్టానానికి తెలియజేశారు. అనంత అభ్యర్థికి వారంతా సహకరించే పరిస్థితి కన్పించడం లేదు. కదిరిలోనూ మక్బుల్‌కు సొంత క్యాడర్ నుంచే వ్యతిరేకత ఉంది. ఉరవకొండ నియోజకవర్గంలో విశ్వేశ్వరరెడ్డి, శివరామిరెడ్డిల మధ్య విభేదాలు తారా స్థాయిలోనే ఉన్నాయి. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఇలా అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థులకు సొంత పార్టీ నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వీటిపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ యాత్ర సందర్భంగా దృష్టి సారించి సరిచేసే చర్యలు చేపడతారా అని ఆ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నాయి. యాత్ర సందర్భంగా ఇక్కడే రాత్రి బస కూడా ఉండటంతో ఆ సమయంలో అసంతృప్త నేతలతో చర్చించి బుజ్జగించే ప్రయత్నం చేస్తారా.. లేదా.. అన్నది చూడాల్సి ఉంది.

గ్రూపు రాజకీయాలకు స్వస్తి చెప్పండి : నవీన్ నిశ్చల్

ప్రజాశక్తి-అమరాపురం

గ్రూపు రాజకీయాలకు స్వస్తి చెప్పాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ సూచించారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్, హిందూపురం ఎంపి అభ్యర్థి జె.శాంతమ్మ, మడకశిర నియోజకవర్గ అభ్యర్థి ఈరలక్కప్ప హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మండలంలో వైసిపి నాయకులు గ్రూపు రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, సమిష్టిగా పని చేసి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి అధినేత జగన్‌కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యద ర్శులు జిబి.శివకుమార్, వాగేష్, కాంతరాజు, జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, కన్వీనర్ త్రిలోక్‌నాథ్, ఎంపిపి ఈరన్న, గడ్డం రాజు, వీరకేతరాయప్ప, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి టికెట్ల వ్యవహారం అనంతపురం జిల్లాలో తీవ్ర చిచ్చును రాజేసింది. అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజకవర్గాల్లో నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. అనంతపురం అర్బన్ సీటు ప్రభాకర్ చౌదరికి కేటాయించకుండా దగ్గుపాటి వెంకటప్రసాద్‌కు కేటాయించారు. దీనిపై ప్రభాకర్‌చౌదరి వర్గీయులు మండిపడ్డారు. ఇదే విధంగా గుంతకల్లు టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జితేందర్‌గౌడ్ వర్గీయులు నిరసన చేపట్టారు. వైసిపి నుంచి ఇటీవలే పార్టీలో చేరిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంకు గుంతకల్లు టిక్కెట్టు ఇవ్వడాన్ని స్థానిక మాజీ ఎమ్మెల్యే జితేందర్‌గౌడ్ వర్గీయులు తప్పుబట్టారు.

టిడిపి అర్బన్ కార్యాలయం వద్ద ఫర్నీచర్, కరపత్రాలలను దహనం చేస్తున్న ప్రభాకర్‌చౌదరి మద్దతుదారులు

టిడిపిలో టికెట్ మంటలు

◆ ఆఖరి జాబితాపై పెల్లుబికిన ఆగ్రహజ్వాల

◆ అనంత, గుంతకల్లులో తమ్ముళ్ల నిరసన

◆ కార్యాలయాల్లో ఫర్నిచర్ దహనం

◆ నేడు ఇన్‌ఛార్జులు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించే అవకాశం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి
అనంతపురం కలెక్టరేట్, గుంతకల్లు

టిడిపి చివరి జాబితాలో అనంతపురం, గుంతకల్లు అసెంబ్లీ స్థానాల్లో కొత్త వారికి అవకాశం కల్పించింది. దీంతో ఇప్పటి వరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యేల వర్గీయుల నుంచి తీవ్ర స్థాయిలో అసంతృప్తి జ్వాలాలు ఎగిసిపడ్డాయి. అనంతపురం అర్బన్ స్థానం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి కాదని దగ్గుపాటి వెంకట ప్రసాద్‌కు కేటాయించారు. ఈయన గతంలో రాప్తాడు ఎంపిపిగా పనిచేశారు. ఆయనకు అనూహ్యంగా టిక్కెట్టును కేటాయించడం ఆ పార్టీలోనే కాకుండా అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉన్నఫలంగా కొత్త ముఖాన్ని టిడిపి తెరపైకి తెచ్చినట్లు అయ్యింది. దీంతో ప్రభాకర్ చౌదరి వర్గీయులు తమ నాయకుడికి కాదని ఇతరులకు టిక్కెట్ కేటాయించారంటూ మండిపడ్డారు. అనంతపురం జిల్లా పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఇక గుంతకల్లులోనూ మాజీ ఎమ్మెల్యే జితేందర్‌గౌడ్‌ను కాదని గుమ్మనూరు జయరాంకు టిక్కెట్టు కేటాయించడం పట్ల అసంతృప్తులు పెల్లుబికాయి. గుంతకల్లు టిడిపి కార్యాలయంలో ఫర్నీచర్, టిడిపి కరపత్రాలను దహనం చేశారు.

ప్రభాకర్‌చౌదరికి మద్దతుగా ఆందోళన చేస్తున్న టిడిపి కార్యకర్తలు, నాయకులు

అనంతలో ఆత్మహత్యాయత్నం... రాజీనామాలు..

ప్రభాకర్ చౌదరి మద్దతుదారులు టిడిపికి రాజీనామా చేశారు. నగర పార్టీ అధ్యక్షులతో సహా పార్టీ క్యాడర్ మొత్తం రాజీనామాలు చేశారు. 395 మంది తమ పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వారిలో నగర పార్టీ అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్‌తో పాటు, 12 మంది క్లస్టర్ ఇన్‌ఛార్జులు, 277 బూత్ ఇన్‌ఛార్జులు, 50 మంది డివిజన్ అధ్యక్షులు, 56 మంది యూనిట్ ఇన్‌ఛార్జులు రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడికి రాజీనామా లేఖలు పంపారు. పలువురు కార్యకర్తలు ఆత్మహత్యకు యత్నించారు. ఇద్దరు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు విషయం తాగి ఆత్మహత్యకు యత్నించగా వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

గుంతకల్లులో భగ్గుమన్న తమ్ముళ్లు

గుంతకల్లు టిడిపి టికెట్టు కేటాయింపుపై తమ్ముళ్ల భగ్గుమన్నారు. వైసిపి నుంచి టిడిపిలో చేరిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాంకు టిడిపి అధిష్టానం కేటాయించడంపై మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతకల్లులోని టిడిపి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యాలయంలోని ఫర్నీచర్ ధ్వంసం చేశారు. కరపత్రాలు, కుర్చీలు రోడ్డుపై వేసి దహనం చేశారు. చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబు చిత్రపటాన్ని చెప్పులతో కొడుతూ మంటల్లో వేసి దహనం చేశారు. పార్టీ కోసం, కార్యకర్తల కోసం అహర్నిశలు శ్రమించిన జితేంద్ర గౌడ్‌కు టికెట్టు ఇవ్వకుండా నారా లోకేష్‌ను బండ బూతులు తిట్టిన గుమ్మనూరు జయరామ్‌కు టికెట్ ఎలా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశించినా ఎన్నికల్లో గుమ్మనూరు జయరాంకు సహకరించేది లేదని, అవసరమైతే జితేంద్ర గౌడ్‌ను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దించుతామని సీనియర్ నాయకులు తెలియజేశారు.

గుంతకల్లులో టిడిపి కార్యాలయంలో ఫర్నీచర్ దహనం చేస్తున్న జితేంద్రగౌడ్ మద్దతుదారులు

టిడిపి జట్టు రెడీ..!

◆ పూర్తి అభ్యర్థుల జాబితా ప్రకటన

◆ అనంతకు దగ్గుపాటి ప్రసాద్

◆ గుంతకల్లుకు గుమ్మనూరు

◆ అనంత పార్లమెంట్‌కు అంబికా లక్ష్మినారాయణ

◆ కదిరి టికెట్ కందికుంట వెంకటప్రసాద్‌కు...

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి టిడిపి తుది జట్టు సిద్ధం అయ్యింది. ఇప్పటి వరకు 11 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా రెండు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. కూటమిలో భాగంగా ధర్మవరం నియోజకవర్గాన్ని బిజెపికి ఇచ్చారు. టిడిపి మిగిలిన రెండు అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానాల అభ్యర్థులను శుక్రవారం ప్రకటించింది. ఇందులో భాగంగా అనంతపురం అర్బన్‌కు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్లుకు మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్లను ప్రకటించారు. ఇక అనంతపురం పార్లమెంట్ స్థానాన్ని హిందూపురం నాయకులు అంబికా లక్ష్మినారాయణకు ఇచ్చారు. బాలకృష్ణ పట్టుబట్టి అంబికాకు ఇక్కడ టిక్కెట్టు ఇప్పించినట్టు తెలుస్తోంది. కదిరి అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్టును కందికుంట వెంకటప్రసాద్‌కే కేటాయిస్తూ మార్పు చేసింది. మొదట ఆయన భార్య యశోదాదేవికి కేటాయించారు. కందికుంట వెంకటప్రసాద్‌పై తెలంగాణలో ఉన్న కేసులను కొట్టివేయడంతో ఆయనకే టికెట్‌ను కేటాయించారు.

పార్లమెంట్ అభ్యర్థులు

అంబికా లక్ష్మినారాయణ (అనంతపురం)

బికె.పార్థసారధి (హిందూపురం)

టిడిపి ఫైనల్ టీమ్ ఇదే

సార్వత్రిక ఎన్నికలకు టిడిపి ఫైనల్ టీమ్ సిద్ధమైంది. శుక్రవారం ప్రకటించిన జాబితాతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులు పూర్తి స్థాయిలో ఖరారైపోయారు. అనంతపురం అర్బన్ దగ్గుపాటి వెంకట ప్రసాద్, రాప్తాడుకు పరిటాల సునీత, కళ్యాణదుర్గం అమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గం కాలవ శ్రీనివాసులు, గుంతకల్లుకు గుమ్మనూరు జయరాం, శింగనమల బండారు శ్రావణి, తాడిపత్రికి జెసి.అస్మిత్‌రెడ్డి, ఉరవకొండకు పయ్యావుల కేశవ్, పుట్టపర్తి పల్లె సింధూర, కదిరి కందికుంట వెంకట ప్రసాద్, పెనుకొండ సవిత, హిందూపురం బాలకృష్ణ, మడకశిర డాక్టర్ సునీల్‌కుమార్, అనంతపురం పార్లమెంటుకు అంబికా లక్ష్మినారాయణ, హిందూపురం పార్లమెంట్‌కు బికె.పార్థసారధిలను ప్రకటించారు.

అసంతృప్తులను అధిగమించేరా..?

అభ్యర్థుల ఎంపికలో సమస్యాత్మకంగా ఉన్న అనంతపురం, గుంతకల్లు నియోజకవర్గాలకు అభ్యర్థులను టిడిపి ఎట్టకేలకు ప్రకటించింది. ప్రకటించిన వెంటనే ముందుగా ఊహించినట్టుగానే నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. వీటిని ఏ రకంగా సమన్వయం చేయనున్నారన్నది చూడాల్సి ఉంది. ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు మాత్రం భవిష్యత్ కార్యచరణకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అనుయాయులతో చర్చించి నిర్ణయం చేసే అవకాశాలూ ఉన్నట్టు తెలుస్తోంది.

అనంతపురం జిల్లా టిడిపి అభ్యర్థులు

దగ్గుపాటి ప్రసాద్ (అనంతపురం అర్బన్)
గుమ్మనూరు జయరాం (గుంతకల్లు)
అమిలినేని సురేంద్రబాబు (కళ్యాణదుర్గం)
కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం)
పరిటాల సునీత (రాప్తాడు)
జెసి.అస్మిత్‌రెడ్డి (తాడిపత్రి)
పయ్యావుల కేశవ్ (ఉరవకొండ)
బండారు శ్రావణిశ్రీ (శింగనమల)

శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అభ్యర్థులు

కందికుంట వెంకటప్రసాద్ (కదిరి)
బాలకృష్ణ (హిందూపురం)
సవితమ్మ (పెనుకొండ)
డా॥సునీల్‌కుమార్ (మడకశిర)
పల్లె సింధూర (పుట్టపర్తి)
సత్యకుమార్ (ధర్మవరం, బిజెపి)

వైసిపి నుంచి టిడిపిలో పలువురి చేరిక

పెనుకొండ : పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద శుక్రవారం గోరంట్ల మండలంలోని రెడ్డిచెరువుపల్లి గ్రామానికి చెందిన పి.యోగేశ్వరరెడ్డి, బి.లక్ష్మీపతిరెడ్డి, కె.నంజిరెడ్డి, ఎ.సోమశేఖర్‌రెడ్డి, ఎల్.అశ్వర్థప్ప, ఈ.శ్రీరామప్ప, సి.శ్రీనివాసులు, యు.ఆదినారాయణ, భూషణ, అంజి వైసిపిని పార్టీ వీడి టిడిపిలో చేరారు. అలాగే పెనుకొండ మండలంలోని కొండంపల్లి గ్రామానికి చెందిన కె.బాలక్రిష్ణ, కె.వెంకటేశులు, శ్రీనివాసులు, రామకృష్ణ వైసిపి నుంచి టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

రొద్దం : మండలంలోని నారనాగేపల్లి పంచాయతీ పరిధిలోని నారనాగేపల్లి, కనుమర, నాగిరెడ్డిపల్లికి చెందిన 25 వైసిపి కుటుంబాలు హిందూపురం ఎంపి అభ్యర్థి బికె. పార్థసారధి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో టిడిపిలో చేరాయి. వారికి పార్థసారధి, సవితమ్మ టిడిపి కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

సమిష్టిగా పనిచేద్దాం.. వైసిపిని తరిమికొడదాం..

టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారధి, సవితమ్మ

ప్రజాశక్తి-రొద్దం

అందరూ కలిసికట్టుగా పని చేసి వైసిపిని తరిమికొడదామని ఎంపి, ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థులు బికె.పార్థసారధి, సవితమ్మ పిలుపునిచ్చారు. రొద్దంలో శుక్రవారం బికె. పార్థసారధి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా సవితమ్మ హాజరయ్యారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, టిడిపి జెండాను ఆవిష్కరించారు. పార్థసారధి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి పార్టీ విజయం కోసం సమిష్టిగా పని చేయాలని కోరారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. సవితమ్మ మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యేలుగా తమను అఖండ మెజార్టీతో గెలిపించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, అధికార ప్రతినిధి నరసింహులు, నాయకులు చిన్నప్పయ్య, చంద్రమౌళి, నరహరి, మాధవ నాయుడు, జివిపి నాయుడు, నరసింహులు, టైలర్ ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానికులకు పట్టం కట్టండి

స్థానికులు, స్థానికేతరులకు జరుగుతున్న ఎన్నికల్లో స్థానికులను ఆశీర్వదించాలని ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారధి, సవితమ్మ కోరారు వారు ముందుగా రొద్దం ఆంజనేయస్వామి, వెంకట రమణస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించి తాడంగిపల్లి, మోపర్లపల్లి, ఎం.కొత్తపల్లి, గౌరాజిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. తాడంగిపల్లిలో వారిపై టిడిపి శ్రేణులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఎంపిగా గెలిచిన వెంటనే మోపర్లపల్లిలో ఆంజనేయస్వామి ఆలయానికి రూ. 8 లక్షలు అందజేస్తానని పార్థసారధి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, నాయకులు చిన్నప్పయ్య, చంద్రమౌళి, మాధవనాయుడు, టైలర్ ఆంజనేయులు, నరసింహులు, సర్పంచులు మంజు, నాగరాజు, రంగన్న, కిష్టప్ప, రాజప్ప, నారాయణ, ఆది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారధి, సవితమ్మ

నిరుపేదకు వైసిపి ఎమ్మెల్యే టికెట్

మడకశిర అభ్యర్థి ఈరలక్కప్ప

ప్రజాశక్తి-మడకశిర

ఎమ్మెల్యే టికెట్ అంటే రూ. వందల కోట్ల ఆస్తులు ఉన్నవాళ్లకు మాత్రమే దక్కేదని, మడకశిరలో భిన్నంగా ఓ నిరుపేద ఈరలక్కప్పకు సిఎం జగన్ వైసిపి తరపున ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి తన మార్క్ రాజకీయాన్ని చాటుకున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. పట్టణంలోని ఈరలక్కప్ప నివాసం ఆవరణలో శుక్రవారం మండలంలోని ముఖ్య నాయకులతో సమీక్ష, సమావేశం నిర్వహించారు. నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ ఈరలక్కప్ప గెలిస్తే పేదలంతా గెలిచినట్లేనని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ రూ. వందల కోట్లు గుమ్మరిస్తే తప్ప ఎమ్మెల్యే టికెట్ దక్కని ప్రస్తుత రాజకీయాల్లో రూపాయి కూడా ఆశించకుండా జగన తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి పేదల పక్షపాతినని మరోసారి నిరూపించారన్నారు. ఐదేళ్లలో జగన్ ప్రజల సంక్షేమం కోసం వంద సార్లకు పైగా బటన్ నొక్కారని, మీరు కేవలం రెండుసార్లు బటన్ నొక్కి జగన్ రుణం తీర్చుకొని సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి శాంతమ్మ, మాజీ మంత్రి నరసేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి.ప్రభాకర్ రెడ్డి, కుంచిటి ఒక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నలిని రంగేగౌడ్, రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, జిబి శివకుమార్, జడ్పిటిసి సభ్యులు అనంతరాజు, సరోజమ్మమూర్తి, మండల కన్వీనర్లు రామిరెడ్డి, పుట్ట కామప్ప, కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, నాగరాజుగౌడ్, శాలిని, వెంకటరంగారెడ్డి, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

4న రఘువీరా ఎన్నికల ప్రచారం

మడకశిర : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్రామసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు మంజునాథ్ అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సుధాకర్ మాట్లాడుతూ సిడబ్ల్యుసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి ప్రతి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. ఏప్రిల్ 4వ తేదీ చందకచర్ల, రేకులకుంట, గౌడనహళ్లి, ఛత్రం, బుల్లసంద్రం గ్రామపంచాయతీల్లోని గ్రామాల్లో 'మళ్లీ మన మడకశిర పిలుస్తుంది రండి. కదలిరండి..కలిసి రండి' పేరుతో కార్యక్రమాలు చేపడుతారని, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సొరంగాల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అన్ని వర్గాలకు ఇబ్బందులు

టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్

ప్రజాశక్తి-మడకశిర

ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చేసింది శూన్యమని, అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని కూటమి అభ్యర్థి సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న విమర్శించారు. వారు శుక్రవారం ముందుగా రొళ్ల మండలంలోని వట్టేబెట్ట గ్రామ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి మినీమేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో టిడిపిని గెలిపించాలని, తద్వారా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని తెలిపారు. ప్రచారంలో కుంచిటి ఒక్కలిగ రాష్ట్ర కన్వీనర్ విఎం. పాండురంగప్ప, నరసింహమూర్తి, రామకృష్ణయాదవ్, కెఎన్ పల్లి సురేష్, మారుతిప్రసాద్, రామన్న, రవికుమార్, నారాయణప్ప, జయరామప్ప, తిమ్మయ్యగౌడ్, జనసేన పార్టీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం నమ్మొద్దు : జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి

మడకశిర : నియోజకవర్గ టిడిపి అభ్యర్థిని మారుస్తారంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన అభ్యర్థి సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్నతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభ్యర్థిని మారుస్తారని జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదని కూటమి అభ్యర్థి సునీల్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

సోమందేపల్లి : మండలంలో మట్టి అక్రమ తవ్వకాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. స్థానిక చెరువు సమీపం లోని కొండ ప్రాంతంలో లక్షల క్యూబిక్ మీటర్ల పరిధిలో యథేచ్ఛగా మట్టిని తవ్వి తరలిస్తున్నారు. కొందరు టిప్పర్, జెసిబి యంత్రాలను ఉపయోగించి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తవ్వించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా లెక్కచేయకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. మండల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా రెచ్చిపోతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మట్టి అక్రమ తవ్వకాలను ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైసీపీలో పలువురు చేరిక

కదిరి టౌన్ : తనకల్లు మండలం తవలం పంచాయతీ మార్పురివారి పల్లికి చెందిన పలువురు టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ వారికి పార్టీ కండువాలు వేసి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిగి : మండలంలోని కొడిగేనహళ్లి, పెద్దిరెడ్డిపల్లి గ్రామాలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పెదిరెడ్డిపల్లి గ్రామంలో పలువురు వైసీపీలోకి చేరారు వారికి పార్టీ కండువా వేసి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రభాకర్, రమణ, నారాయణ, శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్‌ఫ్రైడే

ఓబుళదేవరచెరువు : మండల కేంద్రంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చిలో గుడ్ ఫ్రైడేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు ఉదయం నుండి సాయంత్రం వరకూ ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఎంజి.జయానందం, సంఘ కార్యదర్శి దార్ల రాజశేఖర్, సభ్యులు ఎం యు రఘు కుమార్, కె బాలరాజు, టి ఎం రాజకుమారి, సునీల్, ప్రభు కుమార్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ఓబుళదేవర చెరువు : ఓడిసి మండలం డబురువారి పల్లి పంచాయతీ పరిధిలోనీ దిగువపల్లి, కుసుమ వారి పల్లి, బత్తిన పల్లి గ్రామాలలో పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ శ్రీధర్ రెడ్డి చేసిన అభివృద్ధి, జగనన్న చేస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, మండల కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, లక్ష్మీరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

పరిగి : మండలంలోని కోడిగినహళ్లి నురాని జామియా మజీద్ వద్ద ముస్లింలకు ఎపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కెటి. శ్రీధర్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ప్రతి ఏడాది రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు ఆయన ఇఫ్తార్ విందు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వరప్ప, ఎర్రగుంట మూర్తి, మోద రామాంజినరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి పాలిసెట్‌కు ఉచిత కోచింగ్

హిందూపురం : మహిళా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రిల్ 1 నుంచి 24వ తేదీ వరకు ఉచితంగా పాలిసెట్-2024కు కోచింగ్ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ ఎన్. హరీష్ బాబు శుక్రవారం తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా ఇస్తామన్నారు. పాలీసెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 5 తుది గడువు అని చెప్పారు. దరఖాస్తు చేసుకునేవారు వారి 10వ తరగతి హాల్ టికెట్టు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తప్పకుండా తీసుకురావాలని సూచించారు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 27న జరుగుతుందని తెలిపారు.

నేడు బ్రహ్మారథోత్సవం

కదిరి టౌన్ : ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు శ్రీవారి బ్రహ్మ రథోత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మ రథోత్సవం తేరును తిలకించడానికి ఉభయ రాష్ట్రాల తోపాటు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు పాల్గొననున్నారు. దవనం, మిరియాలు సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమానికి కదిరికి చెందిన కరే నాగరాజు అండ్ బ్రదర్స్, కరే సుందరరాజు అండ్ బ్రదర్స్, కరే పాండు రంగయ్య అండ్ సన్స్, కరే అశ్వర్థ నారాయణ అండ్ బ్రదర్స్ ఉభయ దారులుగా వ్యవహరిస్తారు. రథోత్సవ సంబంధించి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ మాధవరెడ్డి పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

పటిష్ట చర్యలు : డిఐజి

కదిరి పట్టణంలో శనివారం జరుగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవ భద్రత ఏర్పాట్లను శుఅనంతపురం రేంజ్ డీఐజీ అమ్మి రెడ్డి, జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు డిఐజి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ అధికారులు సిబ్బందితో కలిసి రథోత్సవ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ తరువాత డీఎస్పీ శ్రీలత, సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బందితో సమావేశమై సమీక్ష నిర్వహించారు. భద్రతాపరమైన ఎలాంటి ఆటంకాలు లేకుండా రథోత్సవం కొనసాగే ప్రాంతం నుండి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను పోలీసు దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. బందోబస్తు విధులను గురించి అధికారులకు డిఐజి దిశా నిర్దేశం చేశారు. రథోత్సవానికి పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుండే గాక కర్ణాటక, తమిళనాడు నుండి వేలాదిమంది భక్తులు రానున్నారని . ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. అదే సమయంలో విధుల్లో ఉన్న ఇతర శాఖల అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి నాగభూషణంతో పాటు డీఎస్పీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కాలనీలో తాగునీటి కష్టాలు

కొళాయి ద్వారా టబ్ లోకి కారుతున్న నీటిని సేకరిస్తున్న బాలుడు

రెండు నెలలుగా నెలకొన్న సమస్య పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల కేంద్రంలోని బీసి కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొంది. 2 నెలలుగా నీటి సమస్య నెలకొన్నా పంచాయతీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నీటి కష్టాలలో ఉన్న తమను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీసి కాలనీలలో సుమారు 500 కుటుంబాలు ఉన్నాయి. బోరు పనిచేయక పోతే ట్యాంకర్ల ద్వార నైనా నీరు అందించాల్సి ఉన్న అ మేరకు చర్యలు తీసుకోవడం లేదు. కాలనీలో నీటి సమస్య తీర్చమంటే ఎన్నికల కోడ్ ఉందని పంచాయతీ సిబ్బంది పొంతన లేని సమాధానం చెబుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రజాప్రతినిధులు దీన్నే సాకుగా చూపి రెండు నెలల తర్వత అని ముఖం చాటేస్తున్నారు. దీంతో పంచాయతీ ప్రజలు బిందె నీటికి రూ. 5 నుండి 10 రూపాయల వరకు వెచ్చించి నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. ఇంకోవైపు ఎప్పుడో వారానికి ఒక్క సారి వచ్చే ఉప్పునీరు కేవలం ఒకటీ లేదా రెండు బిందెలు మాత్రమే వస్తాయని అవి కూడా ఏ సమయంలో వస్తాయో తెలియక కొళాయి వద్ద పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఉప్పు నీరు వస్తున్న క్రమంలో కొద్ది పాటు నీటిని టబ్ అడ్డుగా పెట్టి అందులోంచి బాలుడు బిందెలలో నింపడం కాలనీలో నీటి సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ సమస్యపై కలెక్టర్ స్పందించి తమ నీటి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

తాగునీటి సమస్య తలెత్తనివ్వొద్దు : కలెక్టర్

ప్రజాశక్తి - కదిరి అర్బన్

గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తనివ్వొద్దని కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కదిరి మున్సిపాలిటీ సమావేశ మందిరంలో కదిరి డివిజన్ పరిధిలో వివిధ మండలాల సంబంధించిన అధికారులతో, తాగునీటి ఎద్దడి నివారణ, ఉపాధి హామీ పనులు, ఎన్నికల ప్రవర్తన నియమాలు, రథోత్సవం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆలయ ఈవో శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ వెంకటనారాయణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ ప్రసాద్, కదిరి, తనకల్లు, తలుపుల, నల్లచెరువు, ఆమడగురు, ఎన్ పి కుంట, గాండ్లపెంట, ఎంపీడీవోలు, తహశీల్దార్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కుళాయిల ద్వారా నీటిని వధాగా పోనీయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో చేతి పంపులు మరమ్మతులు గుర్తించి. నాలుగు గంటల లోపల మరమ్మతుల పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఈ వేసవి నుంచి కూలి పెరగనుందనివచ్చే నెల 1వ తేదీ నుంచి కొత్త వేతనం అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే శనివారం జరిగే రథోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండలంలో విద్యుత్, తాగునీటి సమస్య తలెత్తనివ్వొద్దని జేసీ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. వేసవి నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకట శివారెడ్డి, తహశీల్దార్ సరస్వతి, ఎంపీడీవో నాగ శేషచల రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, ట్రాన్స్‌కో ఏఈ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సిఎం పర్యటనను విజయవంతం చేద్దాం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మక్బూల్

ప్రజాశక్తి - కదిరి అర్బన్

ఏప్రిల్ 1న కదిరి పర్యటనకు వస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీన 3 గంటలకు పట్టణానికి రానున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుతామన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలో రోడ్ షో ప్రారంభించి వేమారెడ్డి కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం పాల్గొంటారన్నారు. ఈ సభకు వైసిపి శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. బహిరంగ సభ అనంతరం సాయంత్రం 6 గంటలకు పివిఆర్ గ్రాండ్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో సిఎం జగనన్న పాల్గొంటారన్నారు. టిడిపి నాయకుడు మాట్లాడినట్టు తన సొంతూరు బెంగళూరు కాదని తాను ఇక్కడే పుట్టి పెరిగానని, ఇక్కడే చదువుకున్నానని ఇక్బాల్ అన్నారు. ఇక్కడే తన సన్నిహితులు, బంధువులు ఉన్నారన్నారు. ఏప్రిల్ 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సిపాయిల పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండి. ఇస్మాయిల్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అజ్జకుంట రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంచుకోటను బద్దలుకొడతాం : వైసిపి

ప్రజాశక్తి-హిందూపురం

వచ్చే ఎన్నికల్లో హిందూపురంలో వైసిపి జెండా ఎగురవేసి టిడిపి కంచుకోటను బద్దలు కొడతామని వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శాంతమ్మ, దీపికలతో కలిసి సర్వమత ప్రార్థనల అనంతరం హిందూపురం రూరల్ మండలం బాలంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి, బాలంపల్లి, జంగాలపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు వలివేటి రాజారెడ్డి, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్ జబివుల్లా, ఎంపిపి రత్నమ్మ, నాయకులు వేణురెడ్డి, హనుమంతరెడ్డి, రాము, బసిరెడ్డి, కలీం, మార్కెట్ చాంద్ భాష, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో బుక్కపట్నం మండలం నారసింపల్లి గ్రామానికి చెందిన యువకుడు విష్ణువర్ధన్ నాయుడు (27) అక్కడికక్కడే మృతి చెందాడు. పుట్టపర్తి నుంచి నారసింపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళుతున్న విష్ణువర్ధన్ నాయుడును రహదారి పనులు చేస్తున్న టిప్పర్ బలంగా ఢీకొంది. ఈ ఘటనపై పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలించారు. కాగా మృతుడికి భార్య చంద్రకళ తో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

పల్లె నివాళి : రహదారి ప్రమాదంలో మతి చెందిన విష్ణువర్ధన్ నాయుడు మృతదేహాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కొత్తచెరువు రూరల్: మండల పరిధిలోని కదిరప్ప పల్లి కి చెందిన కొండన్న కుమారుడు సురేంద్ర రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం గ్రామానికి వెళ్లిన ఆయన సురేంద్ర మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, నారేపల్లి చంద్రాయుడు, బాలప్ప, డీలర్ వెంకటేష్, హర్ష వర్ధన్ నాయుడు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

కదిరి అర్బన్ : శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహంస్వామి రథోత్సవం సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వాహనాలను దారి మళ్లించినట్లు డీఎస్పీ శ్రీలత తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆటంకం కలుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

ఖాద్రీశుడి దర్శించుకున్న ఎస్పీ : ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఎస్పీకి ప్రధాన అర్చకులు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎస్పీతో పాటు సిఐ హేమంత్ కుమార్, కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

అన్నదానం : ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన బ్రహ్మ రథోత్సవానికి హాజరైన వారికి అయ్యప్ప స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేట్టారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి శనివారం మధ్యాహ్నం వరకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి కమిటీ సభ్యులు ప్రభాకర్, రాఘవ, మధుసూదన్ రెడ్డి తెలిపారు.

బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం : పల్లె

బుక్కపట్నం : టిడిపి అధికారంలోకి వస్తే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామని మాజీమంత్రి రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బుక్కపట్నం మండల కేంద్రంలో జయహో బీసీ సమావేశం నిర్వహించి బీసీల సంక్షేమానికి టీడీపీ అమలు చేస్తున్న పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, 50 ఏళ్లు కలిగిన బిసిలకు ప్రతి నెల రూ.4వేలు చొప్పున పింఛను అందజేస్తామన్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు ఏటా రూ. 18వేలు వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు.టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మలిరెడ్డి, మాజీ సర్పంచ్ యశోద, లావణ్య గౌడ్, వంశీకృష్ణ, గోపాలపురం గంగాధర్, వెంకట రాముడు, సయ్యద్‌బాషా, సంజీవ రాయుడు, సతీష్ రాయల్,కేసి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం వైసీపీతోనే సాధ్యం : ఎమ్మెల్యే

పుట్టపర్తి అర్బన్ : అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైసిపి తోనే సాధ్యమని మరొకసారి ఈ ఎన్నికలలో వైసిపి ఆశీర్వదించాలని శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ బి ఐ వీధి నుంచి సరస్వతి అపార్ట్‌మెంట్, బ్రిడ్జి సర్కిల్, గంగమ్మ గుడి, చిత్రావతి రోడ్డు, చిత్రావతి గుట్ట తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ ఛైర్మన్లు లక్ష్మీనారాయణ రెడ్డి, తిప్పన్న, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సాయి గీత, సూర్య గౌడ్, చెరువు భాస్కర్ రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, రాంజీ నాయక్, ఫోటో సాయి, నాగిరెడ్డి, మహిళ నాయకురాళ్లు సాయి లీలా రెడ్డి, కవితా రెడ్డి, వడ్డే భారతీరాణి తదితరులు పాల్గొన్నారు.

గజవాహనంపై శ్రీవారు

ప్రజాశక్తి - కదిరి అర్బన్

ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి గజ వాహనంపై శ్రీవారు భక్తులకు దర్శనం కల్పించారు. బ్రహ్మోత్సవాలలో ప్రధాన రథోత్సవం శనివారం ఉదయం జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

బడుగు బలహీన వర్గాల కోసమే టిడిపి ఆవిర్భావం : చంద్రబాబునాయుడు

కదిరిలో కేక్ కట్ చేస్తున్న చంద్రబాబు

పెనుకొండలో జెండా ఎగురవేస్తున్న పార్థసారధి

మడకశిరలో సీనియర్ నాయకుడికి సన్మానం

హిందూపురంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - కదిరి టౌన్

బడుగు బలహీన వర్గాల కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీనే అని టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ప్రజాగళం యాత్రలో భాగంగా గురువారం కదిరికి విచ్చేసిన టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రాత్రి కదిరిలోనే బస చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కదిరి పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మొదటగా చంద్రబాబు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మహిళా నాయకురాలు పర్వీన్ భానుతో పాటు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం కదిరి పర్యటన ముగించుకుని ప్రజాగళం యాత్రలో భాగంగా ప్రత్యేక హెలికాప్టర్లో కర్నూలు జిల్లా బనగానపల్లికి బయలుదేరి వెళ్లారు. హెలిప్యాడ్ వద్ద కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి శ్రేణులు చంద్రబాబుకు వీడ్కోలు పలికారు.

పెనుకొండ : తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని ఆ పార్టీ ప్రముఖులు పేర్కొన్నారు. పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా తెలుగుతమ్ముళ్లు పార్టీ కార్యాలయాల్లో టిడిపి జెండాను ఆవిష్కరించారు. వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాల కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ రాష్ట్రం, తెలుగు జాతి అభ్యున్నతి కోసం చేసిన సేవలను కొనియాడారు. పెనుకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు బికె. పార్థసారథి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

మడకశిర : అమరాపురం, పట్టణంలోని పెనుకొండరోడ్డులో ఉన్న పార్టీ కార్యాలయాల్లో నియోజక వర్గ కూటమి అభ్యర్థి సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహమూర్తి, కృష్ణమూర్తి, ఆదినారాయణ, ఉగ్రనరసింహ, దాదు, ఎ.రమేష్, టిడి పల్లి మంజునాథ్, నరేష్, క్రిష్టప్ప, ఓబులేసు, మాధవరాజు, పుల్లయ్య చౌదరి, నాగరాజు, రంగనాథ్, గణపతి, సన్నీరప్ప, శ్రీరామ్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు. రొళ్ల టిడిపి కార్యాలయంలో జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో కుంచిగి ఒక్కలిగ సాధికార సమితి అధ్యక్షులు విఎం పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభూషణ్, సన్న మారేగౌడ్, రామన్న, బి.నారాయణప్ప, జయరామప్ప, తిమ్మేగౌడ్, జయరామిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

సీనియర్ నాయకులకు సన్మానం : రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో బాలాజీనగర్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి జెండాను ఎగురవేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, చంద్రప్ప, కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల : పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వేణు, జయరామ్, ఉమర్‌ఖాన్, నరసింహులు, శ్రీనివాసులు, దాసయ్య, వెంకటరమణయాదవ్, బాలకృష్ణ చౌదరి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారకరామారావు అనిటీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని టీడీపీ స్థానిక కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమతంకాటమయ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్ర ప్రజల్లో రాజకీయచైతన్యం వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫణికుమార్, మద్దిలేటి, నాగూరుఉస్సేన్, గరుగువెంగప్ప, బొట్టుకిష్ట, రాంపురంశీన, పూలకుంట్ల మహేశ్, కేశగాళ్లశీన, కత్తులబాజ్జీ, కరెంట్‌అది, మాదన సుబ్బయ్య, కేతినేనిరాజ, అడ్రామహేశ్, శంకర్, తోట నారాయణస్వామి, ఉస్మాన్, తెలుగుమహిళలు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి 42 వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, రాష్ట్ర బీసీ నాయకులు అంజినప్ప, డాక్టర్ జాకీర్ , ఆరిఫ్ ఖాన్, పొగాకు షబ్బీర్, తుమ్మల మహబూబ్ బాషా, బొడ్డు జయన్న, సర్పంచి శంకర్ రెడ్డి, కంచి సురేష్, నిజాం, రంగారెడ్డి ఆంజనేయులు ,రాజారెడ్డి, సుధాకర శంకర్ , లక్ష్మి రెడ్డి, కిష్ట, నాగరాజు, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : టిడిపి 42వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుక్కపట్నం రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం ముందర ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, బోయ రాజు, చంద్రమోహన్, సప్లయర్స్ నాయుడు, కొండప్ప, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : మండల కేంద్రంలో టిడిపి నాయకులు టిడిపి ఆవిర్భావ వేడుకలను శుక్రవారం ఘనంఠ నిర్వహించారు. సీనియర్ నాయకులు ఎద్దులరాముడి నివాసంలోఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పుట్టపర్తి అర్బన్ : తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని టిడిపి నాయకులు కొనియాడారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం టిడిపి స్థానికకార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాధికారం కొందరి చేతుల్లోనే ఉన్న ఆ కాలంలో రాజకీయ చైతన్యం తెచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ పదవులు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర మైనార్టీ సెల్ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాయకులు గూడూరు ఓబులేసు, కప్పల బండ సర్పంచి పెద్దన్న, బైరాపురం సర్పంచి రవి, తెలుగు యువత నాయకులు వైవి. మురళి, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు కార్యదర్శి గణేష్ చౌదరి, దయ్యాల ఉమాపతి, మాల మనోహర్, అంబులెన్స్ రమేష్, గుట్లపల్లి గంగాద్రి, రామప్ప, బొమ్మయ్య, పుల్లప్ప, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్యనారాయణ మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, నాయకులు మంజునాథ్ మారుతి, డి ఎస్ శ్రీనివాసులు, నాగభూషణం, వడ్డెర శ్రీనివాసులు, శాసనకోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.